ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# సి.నా.రె రచనల్లో రచన శిల్ప వైవిధ్యం

**రామాపురం బ్రహ్మగౌడ్**

**తెలుగు లెక్చరర్**

**సంఘమిత్రా కాలేజ్, కూకట్ పల్లి. హైదరాబాద్**

Received: 16/08/2026
Article Accepted: 18/09/2026
Published Online: 20/09/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.212

**వ్యాస సంగ్రహం:** ఆధునిక తెలుగు సాహిత్యరంగంలో శిల్పమన్నా, సంవిధానమన్నా, ఇంగ్లీషులో 'టెక్నిక్' (Technique) అన్నా ఒకటే. ఇవన్నీ సమానార్థకంలో వాడబడుతున్నాయి. శిల్పమనేది రచనా విధానంలోని ఒక కీలకమైన అంశమనీ, ఈ విధానం పాఠకుడిలో అనుభూతులను కలిగించేదిగా ఉండవలసిందేనని రాచమల్లు రామచంద్రారెడ్డిగారు 'శిల్ప ప్రాముఖ్యం'లో భావించారు. పై నిర్వచనాలను బట్టి కవిత్వంలో వస్తువుకెంత ప్రాముఖ్యముందో. శిల్పానికంత ప్రాముఖ్యముందని గ్రహించవచ్చు. శిల్పమంటే కళాకౌశలము కళలో అవయవాలను వాటి వాటి స్థానాల(ను)లో ఉండేటట్లు రచించే సామర్థ్యము. కళకు జీవాన్నిచ్చేది శిల్పము కవిత్వాన్ని తీసుకుంటే కవి తీసుకున్న వస్తువు, దాని నిర్వహణమూ, సృజించిన పాత్రలు వాటి శీల పోషణమూ, కావ్యములో ఉపయోగించే పదగ్రంధనమూ, అనగా మొత్తం మీద భావవస్తు రచనలు చేరి ఒక కావ్యానికి జీవాన్ని ఇస్తాయి. అంటే అది యేది ఎట్లా ఉపయోగించవలెనో సరిగా చూచి ఉపయోగించటమన్నమాట, అదే శిల్పము. కవి యొక్క ఈ పనితనము (శిల్పము) కళకు జీవమిస్తుంది. శిల్పము యొక్క ముఖ్య ఉద్దేశ్యము మనసును హరించుట.

వచన కవితారూపం ఇలా ఉండాలి అని నియమాలు, సూత్రాలు నిర్దేశించలేము. ఒక్కొక్క కవికి ఒక్కొక్క ప్రత్యేక శిల్పం ఉంటుంది. వచన కవిత్వ నిర్మాణంలో సి. నా.రె గారికి ఒక ప్రత్యేక ముద్ర ఉంది, ప్రత్యేక పద్ధతులు ఉన్నాయి. ప్రస్తుతం నా పరిశోధన సి.నా.రె. వచన కవితా రూప శిల్పాన్ని సమీక్షించడం, సూత్రీకరించడం, ప్రత్యేకతల్ని నిరూపించడం. డెబ్బైకి పైగా ఉన్నవారి పుస్తకాలలో వచన కవితా ప్రస్థాన ప్రారంభం నుంచి నేటివరకు వస్తున్న వచనకవితా సంకలనాల్ని పరిశీలించడం, పరిపూర్ణ వచన కవితారూపాన్ని వివరించడమే ఈ వ్యాస ముఖ్యఉద్దేశ్యం.

**కీలకపదాలు:** వచన కవిత, మానవత, శిల్పము, అభ్యుదయం, వస్తురూప పద ప్రయోగాలు, ప్రకృతి కవిత్వం, అనుభూతి కవిత్వం, సమాజ చిత్రణ, భావచిత్రాలు, ప్రతీకాత్మకత.

**ప్రవేశిక:** ఆచార్య సి. నారాయణరెడ్డి గారు అపురూపమైన ప్రతిభ, అమోఘమైన ప్రజ్ఞాపాటవాలు, అనితర సాధ్యమైన అభ్యాసం, అనల్పమైన సంవిధాన చాతుర్యం, అజరామరమైన వచన కవితా సృష్టి, అభిరంజనమైన అభినవ దృక్పథం, అసాధారణమైన విమర్శనాదృష్టి, ఆస్వాదయోగ్యమైన వస్తువు, అమలినమైన భావనాశక్తి గల ఆధునికాంధ్ర కవి. 1952లో పూలపాటలతో ప్రారంభమైన ఈయన సాహితీ ప్రస్థానం లలిత గేయాలతో మొదలై గేయకథా కావ్యాలతో పరిపూర్ణమైంది. అంతటితో ఆగక 1959 నుండి వచన కవితలతో మొదలై 1980 నాటికి ఒక సమగ్ర వచన కవితా కావ్యంగా రూపుదిద్దుకుంది. నవ్వని పువ్వుతో వీరి కావ్యరచన ప్రారంభమై ఋతుచక్రం, అక్షరాల గవాక్షాలు, జాతిరత్నం, మధ్యతరగతి మందహాసం, మంటలూ మానవుడూ వంటి ఎన్నో వచన కవితా సంపుటాల్ని వెలువరించారు.

విశ్వంభర, మట్టీ మనిషీ ఆకాశం వంటి దీర్ఘకావ్యాలు వ్రాశారు. సమకాలీన పరిస్థితులపై స్పందించడమే కాకుండా వాటికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తారు. కేవలం సమాజంలోని అభివృద్ధినే కాకుండా విశ్వమానవుని శ్రేయస్సే అంతిమలక్ష్యంగా ఎన్నెన్నో ఖండికలను వెలస్తూ తనదైన శైలిలో వచన కవితా యాత్ర కొనసాగిస్తున్నారు. వచనకవితా నిర్మాణంలో వారి ప్రత్యేకతలు వారివే. ప్రతి కవితకు ఒక ఎత్తుగడ, ఒక విస్తరణ, ఒక వివరణ, ఒక ముగింపు అనే ప్రణాళిక తప్పనిసరిగా ఉన్నాయి. వచనకవితల్లో ఒక విషయాన్ని పలువిధాలుగా వర్ణనప్రాయంగా చెప్పేవారుంటారు. లేదా జరిగిన సంఘటనలను కొన్ని అలంకారాలతో చెప్పేవారుంటారు. కొన్ని వస్తువులను ఒక వ్యాఖ్యానప్రాయంగా వల్లించడం ఉంటుంది. కాని సి.నా.రె. వచనకవితల్లో ఒక క్రమ ప్రణాళిక ఉంటుంది. ఒక సమస్య, దాని ప్రభావం, దాని పరిణామం. దాని పరిష్కారం ముగింపు లేకుండా ఏ కవిత కూడా లేదు. ప్రశ్నార్థకంగా ఉండవు. ప్రకృతి, కాలుష్యం, అవినీతి, రాజకీయం, సోమరితనం, అనైక్యం, కళారాహిత్యం, కర్తవ్యమూఢత్వం ఇట్లాంటి వాటన్నిటికీ ఈ కవితల్లో పరిష్కారాలున్నాయి. సరియైన మార్గనిర్దేశం ఉంది. పదాల గారడి లేదు. అర్థ గాంభీర్యం, రసోద్దీపనం కండగా ఉన్న కవిత్వం నిండా ఉంది. దీనిని సి.నా.రె రచనల ద్వార తెలుసుకోవచ్చు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

**రచనా శిల్పవైవిధ్యం-విశ్లేషణ:** ఆకృతి, శైలి, పదప్రయోగ వైచిత్రి, ప్రతీకలు ఇవన్నీ కవిత్వ బాహ్య నిర్మాణానికి సంబంధించినవి. సి.నా.రె. వచన కవితా కావ్యాలలో ఈ బాహ్యరూపానికి సంబంధించిన విషయాలను నిర్మాణ పద్ధతులను వెలికిదీసే ప్రయత్నమే నా యీ పరిశోధన. ఓ భవన నిర్మాణానికి రాళ్ళు, ఇటుకలు అన్నీ అవసరం వాటి స్వరూపం అందరికీ తెలిసిందే. అయితే నిర్మాణ పరిమాణాన్ని బట్టీ, అవసరాన్ని బట్టి అందంగా తీర్చే నైపుణ్యం తెలిసిన శిల్పి అద్భుతంగా మలచుకుంటాడు. అదే విధంగా కవి కవితా నిర్మాణం విషయంలో అందరికీ తెలిసినవే అయిన శబ్దాలను, పదాలను తన నైపుణ్యంతో తీర్చిదిద్దుతాడు. ఆ పద సంపదను చెక్కిన తీరులో కవి ప్రతిభ, నైపుణ్యం తెలుస్తాయి. శబ్దాలనే శిలల్ని తన కలం అనే ఉలితో తాకి పరవశింపజేసే శక్తి సి.నా.రె. గారిది. వినూత్న పదబంధాల నిర్మాణంలో వీరిది అందెవేసిన చేయి. నారాయణరెడ్డి గారికి పద్యాల ప్రాణాలు, గేయాల ఆయువుపట్టులు తెలుసు. గానంలోని నాదం తెలుసు అందుకే సి. నా.రె. చేతిలో వచన కవిత కొత్త అందాలు సంతరించుకుంది, కొత్త నడకలు నేర్చుకుంది. వచన కవితా నిర్మాణం సి.నా.రె. చేతిలో ఒక విలక్షతను, విశిష్టతను సంతరించుకుంది. నారాయణరెడ్డి గారి వచన కవితలన్నింటినీ పరిశీలిస్తే మనకు స్పష్టంగా గోచరించేది

లయాత్మకత. ఒక్కొక్క పదం, ఒక్కో పాదం, పంక్తి చదువుతుంటే ఆ లయాత్మకత అవగతమవుతుంది. శబ్దం బహిర్వేషాన్ని, గమనాన్ని రహస్యాన్ని కనుగొని కవిత్వ రచనకు పూనుకున్న వారిలో నారాయణరెడ్డి గారు అగ్రేసరుడు. స్వాతంత్ర్యం తర్వాత తెలుగు సాహితీ విహాయసంలో ఉజ్జ్వలంగా ప్రకాశిస్తున్న కవి సి.నా.రె.

సి.నా.రె. కవితలలో గమనించదగ్గ మరో విశిష్టత ఏమిటంటే మొదటి రెండు అక్షరాలు కూడా సామ్యతను కలిగి ఉండటం. అంత్యప్రాసల జంటపాదాల నిర్మాణంలో మనకు కనిపిస్తాయి.

ఉదా||

'ఆవిరి కుంచెలతో మబ్బు బొమ్మ గీయడం ఆరోహణ ఆకాశం పందిరికి వానతీగలు వేలడం అవరోహణ'.

గమ్యం చేర్చే దారి చూపిస్తూ సి.నా.రె. కవిత ఈ విధంగా సాగుతుంది.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

'నడిచే పాదాలు రెండు నడవాల్సిన దారులేమో అసంఖ్యాకం

గమ్యం ఏ దిశలో ?'

కనిపించే మన ఈ శరీరానికి ఆధారం శరీరాంతర్భాగమైన ఎముకల నిర్మాణం (Structure) అలాగే వచన కవితా స్వరూపానికి అంతర్గత నిర్మాణం ఉంటుంది. అందుకనే 'శ్రీశ్రీ' వచన కవితలో భావం తన రూపం తనే నిర్దేశించుకుంటుందని అన్నారు'. ఈ రూపమే నిర్మాణ శిల్పం. శిల్పం అంటే సౌందర్యాన్ని దర్శింపచేసే సాదకరూపం. ఈ రూపం స్థూలంగా రెండు రకాలుగా కనబడుతుంది. ఒకటి ఆకృతి, రెండు శైలి. ఇవిగాక పదప్రయోగ వైచిత్రి, ప్రతీకలు, అలంకారాలు మొదలైనవి కూడా కవితా రూపానికి సంబంధించినవే.

వచన కవిత ఆకారాన్ని నిర్దేశించేది ఆకృతి శిల్పం. మనిషి శరీరాకృతిలో పొట్టి, పొడుగు, లావూ, సన్నం ఆకారమని మనం చెప్పుకున్నట్లే వచన కవిత పాదాల సంఖ్యను బట్టీ మినీ కవితలని, దీర్ఘ సుదీర్ఘ కవితలని విభజించుకోవచ్చు. పదాల పొందిక, పాద విభజన సరియైన నిష్పత్తిలో ఉంటే ఆ వచన కవిత ఆకృతి చూడగానే ఆకర్షిస్తుంది. గర్భంలోని పిండంలో జన్యువులు క్రమంగా సంఖ్య పెరిగి (Multiply) నవ మాసాలకు ఏ విధంగా మూర్తిమత్వాన్ని సంతరించుకుంటాయో అలాగే భావం తన ఆకృతిని తానే సిద్ధం చేసుకుంటుంది. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం ఉన్న కవి చేతిలో అందమైన ఆకృతి ఏర్పరుచుకుంటుంది. అందమైన శిశుజననం సౌందర్యవంతులై, ఆరోగ్యవంతులైన తల్లిదండ్రుల మీద ఆధారపడ్డట్లే, ఒక మంచి మౌనవాతావరణం కావాలని మారుమూల గుహలోకి వెళ్ళిపోతే అక్కడ రాతిగోడలు గాండ్రిస్తేఏం చేస్తారో వాళ్లు. అంటూ 'రణగొణధ్వనుల్లో' అను ఈ కవితలో అచేతనమైన వాటికి ప్రాణిధర్మాలను ఆరోపిస్తాడు. మనిషి యొక్క అవయవాలను లేదా క్రియలను ప్రతీకాత్మకంగా చెప్పటంలో ఈయనకు ఈయనే సాటి. కవిత, మంచి హృదయస్పందన, మంచి ఆలోచనల మీద ఆధారపడి ఉంటుంది. హృదయ మేధస్సుల సమ్యక్ సమ్మేళనంలో అనుభూతి అందమైన అక్షరాకృతి ధరించి కవితగా రూపుదిద్దుకుంటుంది. పద్యకవిత్వ నిర్మాణంలో నియత ఛందం ఇందుకు సహకరిస్తుంది. పాదనియమం, యతిప్రాసలు, ప్రాసయతులు ఆకృతికి తోడ్పడతాయి. కాని వచన కవితకు ఇదమిద్ధమైన నియమం లేదు. వచన కవితకు ఆకృతి భావాన్ని బట్టి వస్తుంది. మంచి భావం ఉంటే

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వ్యక్తీకరణలో మంచి పదాలను ప్రయోగించగలిగే నేర్పు ఉంటే, కవిత ఆకృతి దానంతటదే అందంగా రూపుదిద్దుకుంటుంది.

శబ్దార్థాల ప్రాముఖ్యాన్ని గుర్తించి ఏ అక్షరాలు వాడితే మాధుర్యం, గాంభీర్యం కవిత్వానికి లభిస్తాయో ప్రాచీనాలంకారికులు వివరించారు. ఈనాడు మనం అనుకునే శైలి STYLE అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా వచ్చి చేరింది. శైలి అంటే భాషను ప్రయోగించే కౌశలం. ఏయే పదాల వల్ల ప్రసాదం, సౌకుమార్యం, సమత, ఔదార్యం, కాంతి, ఓజస్సు ఇవన్నీ గాక రీతి, పాకం, శయ్య అనేవి కూడా భాషాప్రయోగ చాతుర్యానికి సంబంధించినవే. ఆకృతి మనిషి ఆకారం వంటిదైతే శైలి ఆ మనిషిలో భాసించే సౌందర్యం లేదా లావణ్యం అని అనుకోవచ్చు, మనిషిలో కరచరణ విన్యాసాలైతే కవితలో లయ విన్యాసం లేదా ఆప్రాసాదుల విన్యాసం అని చెప్పుకోవచ్చు.

శైలి శిల్పంలో ముఖ్యమైనది గమనం లేక లయ అయితే రెండవది భాష, సరళ భాషనా, సమాసభూయిష్టమా అని వచన కవిత్వం అంటే గ్రాంధిక భాషకు దూరంగా ఉండేదని తెలుస్తుంది. అయినా ఒక్కొక్కసారి ప్రౌఢ సమాస ప్రయోగం తప్పనిసరి అవుతుంది.

'కూడు తింటున్న అనడం కంటె అన్నం తింటున్న అని చెప్పడం'.

దాని కంటే కూడా 'భోజనం చేస్తున్నాను' అని అనడంలో ఏ విధంగా భావానికి ఉత్కృష్టత కలిగిందో అదే విధంగా ఒక్కొక్కసారి దీర్ఘ సమాస ప్రయోగం వచన కవితల్లో భావోత్కృష్టతను కలిగిస్తుంది. కవితా శిల్పంలో భావం- శబ్దం రెండూ ముఖ్యమైనవే అయినప్పటికీ శబ్దం భావానుసారియై రావాలి కాని, భావం శబ్దం వెంటపడిపోకూడదు. 'వేదాంతం'లో శరీరం ఆత్మ చేతనకు వాహిక అయినట్లే, 'సాహిత్యం'లో శబ్దజాలం భావ చేతనకు సాధనగానే తోడ్పడాలి.

వచనకవితా నిర్మాణంలో ఎవరి ప్రత్యేకతలు వారివే. ప్రతి కవితకు ఒక ఎత్తుగడ, ఒక విస్తరణ, ఒక వివరణ, ఒక ముగింపు అనే ప్రణాళిక తప్పనిసరిగా ఉన్నాయి. ఒక విషయాన్ని పలువిధాలుగా వర్ణనప్రాయంగా చెప్పేవారుంటారు, లేదా జరిగిన సంఘటనలను కొన్ని అలంకారాలతో చెప్పేవారుంటారు. కొన్ని వస్తువులను ఒక వ్యాఖ్యానప్రాయంగా వల్లించడం ఉంటుంది. కాని సి.నా.రె. వచనకవితల్లో ఒక క్రమ ప్రణాళిక ఉంటుంది. ఒక సమస్య, దాని ప్రభావం, దాని పరిణామం. దాని

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పరిష్కారం ముగింపు లేకుండా ఏ కవిత కూడా లేదు. ప్రశ్నార్థకంగా ఉండవు. ప్రకృతి, కాలుష్యం, అవినీతి, రాజకీయం, సోమరితనం, అనైక్యం, కళారాహిత్యం, కర్తవ్యమూఢత్వం ఇట్లాంటి వాటన్నింటికీ ఈ కవితల్లో పరిష్కారాలున్నాయి. సరియైన మార్గనిర్దేశం ఉంది. పదాల గారడి లేదు. అర్థ గాంభీర్యం, రసోద్దీపనం కండగా ఉన్న కవిత్వం నిండా ఉంది. ఇదంతా పాఠకునికి దృశ్యమానం చేసి రసోద్దీపనం చేయడమే ఉ ద్దేశంగా ఏర్పరచుకున్న రూపం. పరిష్కారంగా ముగింపునివ్వడం పరిణతానుభవానికి, అపరిమిత కవితాశక్తికి నిదర్శనాలు. ఈ కవితా సంపుటి వారి మాటల్లోనే..

"పొడి పొడి అక్షరాలు ఒకానొక ఉద్వేగదశనందుకోగానే ఎగిరి గంతేసి ద్రిస్తున్న కలాలను తట్టి లేపి వాటిని కవితా వాహికలుగా మార్చేస్తాయి".

సి.నా.రె. వస్తు రూప పద ప్రయోగాలను పరిణామాలను 'మంటలూమానవుడు' వచన కవితా సంపుటి వరకు ఆయనది విలక్షణ కవితా ప్రస్థానం. ఆ తరువాత వచన కవిత్వంలో ఎన్ని ప్రయోగాలు చెయ్యాలో, ఎన్ని మహా కావ్యాలు రాయాలో అన్నీ రాశారు. ఇక సి.నా.రె. రాయకపోయినా ఫర్వాలేదు అనే దశకి వారు చేరుకున్నారు. అయినా యిప్పటికీ ఆయన నడకా మానలేదు, కవిత్వంలో కలం వేగమూ తగ్గలేదు. వాసినీ రాశినీ ఆయన నిలుపుకుంటూనే వస్తున్నారు. బహుశా తెలుగు సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ గారు, డా॥ సి. నారాయణరెడ్డి గారు రాసినంత విస్తృతంగా మరెవరైనా రాశారా అని వెనుతిరిగి చూడవలసిందే. సి.నా.రె. వచన కవితలను పరుగు పెట్టించి ప్రవాహంలా సాగించగల కవి. శబ్దం మీద ఆయనకు అధికారం వుంది. అది ఈయన చెప్పినట్లు సాగుతుంది. వీరి ముఖాముఖి, మనిషీ-చిలుక, మార్పు నా తీర్పు, భూమిక, మంటలూ - మానవుడు మొదలైన సంపుటాలలో రసవత్తరమైన కవిత్వాన్ని అందించాడు.

'ఈ కావ్యానికి నాయకుడు మానవుడు. రంగ స్థలం విశాల విశ్వంభర. ఇతివృత్తం-తేదీలతో నిమిత్తంలేని, పేర్లతో అగత్యం లేని మనిషి కథ. ఈ కథకు నేపథ్యం ప్రకృతి. మనిషి ధరించే వివిధ భూమికలకు మూలధాతువులు మనశ్శక్తులు'. నిజానికి మనిషి కంటే ప్రకృతి సుందరమైంది. ప్రబల శక్తి బంధురమైంది. అయినా మనిషంటూ పుట్టకపోతే ప్రకృతి నిరర్థకంగా పడివుండేది. ఈ అభిప్రాయాన్నే నా 'విశ్వంభర' కావ్యంలో ఇలా అందించాను:

నేను పుట్టకముందు / ఎంతగా మబ్బులెదురుచూశాయో

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

చూపుల సోపానాలపై సాగివచ్చి / తమను పిండుకునే తపన ఏదని.

ఎంతగా నక్షత్రాలు నిరీక్షించాయో / గణిత సూత్రాలతో తమగతుల్ని

మణులుగా కూర్చే మననమేదని/ ఉషస్సులెంతగా ఉద్వేగపడ్డాయో

విచ్చుకున్న తమకంటి కడలిలో / పిచ్చిగా నురగెత్తే విముక్తాత్మలేవని.

వెన్నెలలెంతగా విహ్వలించాయో / తాము విసిరేసిన వలువల

ఒడిలో తలదాచుకునే మిథునాత్మలేవని

పంచభూతాలను ఒకవైపు, మనిషిని ఒకవైపు పెట్టి తూచితే మనిషివైపే మొగ్గు, ఆకాశం ముందు మనిషి అంగుష్ఠ మాత్రుడే. అయినా రోదసిని నేల మీదికి పంచుతున్నాడు. గాలితో, నీటితో, వెలుతురుతో ఇష్టమైన చాకిరీ చేయించుకుంటున్నాడు. కళాత్మకంగా, వైజ్ఞానికంగా, ఆధ్యాత్మికంగా అంచెలంచెలుగా ఎదిగిపోతూ అదృశ్యశక్తులను కాలం తెరమీదికి తెస్తున్నాడు. అగమ్యశక్తులను పగ్గాలువేసి లాగి తన కాళ్ళముందు వుంచుతున్నాడు. ఈ నిరంతర సాధనలో మనిషి పడ్డా నిలబడ్డాడు. క్షతుడైనా తిరోగతుడు కాలేదు. నేలమీద రాలిన పండుటాకు మళ్ళీ కొమ్మలోకి చేరుకోలేదు. విరిగిపడ్డ గిరిశిఖరం మళ్ళీ తన మూలానికి అతుక్కోలేదు. ప్రకృతికీ మనిషికీ వున్న తేడా ఇదే. అయితే మనిషి మర్త్యుడు కదా గాలిలా వెలుగులా చిరకాలం జీవించలేడు కదా అనొచ్చు. చావు పుట్టుకలున్న మనిషికాదు నా లక్ష్యం, అనుస్యూతంగా, అనాహతంగా సాగిపోయే మనిషితనం నా వక్తవ్యం. ఇది అంతరిస్తున్నట్టు భ్రాంతి కలిగిస్తుంది కానీ నిరంతరం మృతిలాంటి పొగ లేపుతుంది. కానీ, అమృతం. నిత్యచైతన్యమూర్తిగా సాగే మనిషి ప్రస్థానంలో అడుగడుగునా అవరోధాలు. నడుం విరిగిన రోడ్లు, కాళ్ళను పెళ్ళగించి వేసే సుడిగాడ్పులు. ఇన్నిటినీ తట్టుకున్న మనిషే సంపూర్ణ సాధకుడు.

“ఎన్నిసార్లు చెక్కితే ఒక శిల్పం ఎన్నిసార్లు తీర్చితే ఒక చిత్రం కబుర్లేవో చెప్పకే ఓ కాలమా ఎన్నిసార్లు చస్తే ఒక జీవితం”.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

'కవిర్మనీషీ పరిభూః స్వయంభూః', 'నాన్నృషిః కురుతేకావ్యం' లాంటి వైదికోక్తులను విన్నప్పుడల్లా ఉలిక్కి పడిపోతాను. ఆ స్వయంభూత్వం, ఆ ఋషిత్వం కవిననుకునే నాలో వున్నాయా అని. సమాధానం చెప్పుకుంటాను ఎందుకులేవని. పుట్టలాంటి శరీరం లోంచి పొడుచుకొచ్చిన ప్రతికవీ స్వయంభువే. భట్టతౌతుడు అనే అలంకారికుడు కవికిచ్చిన నిర్వచనం ఈ సందర్భంలో గమనించదగింది. అతడన్నాడు- 'దర్శనాత్ వర్ణనాచ్చాధ రూఢా లోకే కవిశ్రుతిః' అని. ప్రపంచంలోని ఏ మహాకవికైనా అక్షరాలా వర్తించే సూక్తి ఇది. ఈ నిర్వచనాన్ని చిన్నమాటల్లో చెబితే ముందుగా 'కవి చూడాలి, చూసింది అతని మాటల్లో ఆడాలి' అని. కాస్త పెద్ద తరహాలో చెబితే కవికి దర్శనం, వర్ణనం అనే రెండు శక్తులుండాలి అని. దర్శనమంటే తోలుకళ్ళతోనో, గాజుకళ్ళతోనో చూసే చూపు కాదు అంచుల్నీ, లోతుల్నీ అందుకునే చూపు. అంటే 'విజన్' అన్నమాట. వర్ణనమంటే దాన్ని సమర్థంగా ప్రకటించే నేర్పు. అదే 'ప్రొవిజన్'. అంటే కమ్యూనికేషన్. ఈ రెండు ఉపజ్ఞలూ బలంగా వున్న కవికి పుస్తకం అట్టమీద తన పేరు ముద్రించుకో వలసిన అవసరం లేదు. కవిత కింద తన సంతకం అక్కర్లేదు. రాసిన ప్రతి కవిత ప్రతిభావంతుడైన కవి విశిష్ట వ్యక్తిత్వానికి నిలువుటద్దం.

**ముగింపు:** కవిత్వ తత్త్వాన్ని గురించి ఏ రకంగా విశ్లేషణను రూపొందిస్తామో కవితా నిర్మాణాన్ని గురించి కూడా అటువంటి విశ్లేషణను రూపొందించుకోవడానికి వీలుంది. కాని మన విమర్శరంగంలో ఇంతవరకు కూడా కవిత్వ తత్త్వానికి ఇచ్చినంత ప్రాధాన్యం నిర్మాణానికి ఇవ్వడం జరగలేదు. సాహిత్యాంశముతో బాటు భాషా పరమైన అంశాలను కూడా వివేచించడం, ప్రతీకాత్మక ప్రయోగాలను అధ్యయనం చేయడం. సాంకేతిక నైపుణ్యాన్ని (TechnicalSkill) పరిశీలించడం ప్రస్తుతం నా ఉ ద్దేశ్యం. ఒక భావాన్ని అభివ్యక్తం చేసేటప్పుడు అసలు వస్తువుకు ప్రతినిధిగా వస్తుపదార్థ స్వరూపాన్ని, స్వభావాన్ని వ్యక్తం చేసేదిగా మాత్రమే గాక వస్తువు సారూప్యం వల్ల ఆలోచనా చక్షువులకు చటుకున్న స్ఫురింపచేసేది ప్రతీక అని నా అభిప్రాయం. సి.నా.రె. కవిత్వంలో ప్రతీకలకు పెద్దపీట వేయటం కనిపిస్తుంది.

సి.నా.రె. వచన కవితలను పరుగు పెట్టించి ప్రవాహంలా సారించగల కవి. శబ్దం మీద ఆయనకు అధికారం వుంది. అది ఈయన చెప్పినట్లు సాగుతుంది. వీరి ముఖాముఖి, మనిషీ-చిలుక, మార్పు నా తీర్పు, భూమిక, మంటలూ మానవుడూ మొదలైన సంపుటాలలో

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

రసవత్తరమైన కవిత్వాన్ని అందించాడు. కనుకనే సి.నా.రె. ఇప్పటికీ విరివిగా వచన కవిత్వం రాస్తున్నారు.

కవి తన కవిత్వమునకు కావలసిన యితివృత్తమును సంస్కృత భాష నుండి కాని మరేభాష నుండి కాని గ్రహించవచ్చు అయినప్పటికీ ఆ కవి జీవించిన సమాజము యొక్క ప్రభావము అతని కావ్యము మీద ప్రసరించక ఉండదు. ఆ పరిసరములలో జీవించి ఆ సంఘములోని వ్యక్తులతో అనేక విధములైన సంబంధములు కలిగించుకొని, చివరకు ఆ సామాజికుల కొరకే కవిత్వము చెప్పేటప్పుడు సమాజము యొక్క ముద్ర కవి మీదను, అతని కవిత్వం మీదను స్పష్టంగా కనిపించును.

**ఆధార గ్రంథాల పట్టిక**

**బాపురెడ్డి, జె.** *ఆధునిక తెలుగు కవిత్వం స్వరూప స్వభావాలు.* తెలుగు అకాడమీ, 2012.

**రామ్మూర్తి, కలువగుంట.** *క్షేమేంద్ర కవిత-నవ్యత.* పిహెచ్.డి. సిద్ధాంతగ్రంథం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం.

**శివరామకృష్ణ, పెన్నా.** *సి.నా.రె. 'విశ్వంభర'లో 'అర్థయుక్తి' మరికొన్ని వ్యాసాలు.* స్పృహ సాహితీ సంస్థ, 2008.

**శాస్త్రి, ద్వానా.** *తెలుగు సాహిత్య చరిత్ర.* విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2004.

**నాగయ్య, జి.** *తెలుగు సాహిత్య సమీక్ష.* 2 సంపుటాలు, నవ్య పరిశోధక ప్రచురణలు,